
# మానవుని ఆత్మ

## (పరిశుద్ధగ్రంథపు వైరుధ్యాలు)

భాగం - 2

## పాఠము-13



## బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 13

## మానవుని ఆత్మ

భాగం - 2

(పరిశుద్ధగ్రంథపు వైరుధ్యాలు)

**ముఖ్య గమనిక:** **ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబులు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఆత్మ మరియు వాయువు(గాలి) లను గూర్చినటువంటి గొప్ప సత్యాలను పరిశుద్ధగ్రంథ మందు చూస్తున్నాం. ఈ రోజు కూడా పరిశుద్ధగ్రంథపు వైరుధ్యాలుగా పిలువబడేటువంటి స్పష్టమైన వ్యతిరేకతను పరిశుద్ధగ్రంథ మందు గ్రహించి తెలుసుకోబోతున్నాం.

పరిశుద్ధగ్రంథ మందు ఆత్మ యొక్క మరణమును గూర్చిన సంగతులను చదువు కున్నట్లైతే మొదటగా మనకు అనిపిస్తుంది, ఆత్మ మరణం తరువాత కూడా బ్రతుకుతూ వుంటుందని క్రింది వాక్యాలను చదువుకొని ఆ సంగతులతో ప్రారంభించుకుందాం.

### 1


### 1 సమూయేలు. 28:7-19

**(ఒకసారి పూర్తిగా చదవండి)**

ఇచ్చట ఇశ్రాయేలు దేశపు రాజైన సౌలు ఒక మంత్రగత్తెను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్నాడు మరియు తరువాత మరణించునటువంటి ప్రవక్త సమూయేలుయేలును సందర్శించాలని అనుకొనుచున్నడు.

ఏన్దోరులో కర్ణపిశాచము గల యొక ర్త్రీ యున్నదని కనుగొన్నాడు.

తరువాత చదువుకుందాం.



**1 సమూయేలు. 28:8**

**"కాబట్టి సౌలు మారు వేషము ధరించి వేరు బట్టలు తొడుగుకొని...."**

అవును! సౌలు రాజు మారు వేషం ధరించుకుంటాడు ఎందుకనగా అతను శరీర అకారమందు పెద్దవాడిగా వుండడం వల్ల ఇశ్రాయేలు ప్రజలందరిలో ఇతనిని సులభంగా గుర్తించ వచ్చును.

తరువాత విషయాలను చదువుకుందాం.




**1 సమూయేలు. 28:9**

**"ఆ స్త్రీ ఇదిగో, సౌలు చేయించినది నీకు తెలిసినది కాదా?..."**

అవును! ఆ కర్ణపిశాచకం గల స్త్రీ సౌలు రాజు జారి చేసినటువంటి కఠినమైన ఆజ్ఞలను మంత్రగత్తెలపై ఉన్న ఈ ఆజ్ఞలను గుర్తు చేసి అలా సోదె చెప్పడానికి నిరాకరిస్తుంది ఇప్పుడు మనకొక ప్రశ్న కలుగవచ్చును.

## ఇలాంటి కార్యము సౌలు రాజు ఎందుకు చేసాడు?

అని క్రింది వాక్యంలో చదివి చూద్దాం.



### ద్వితీయోపదేశకాండము. 18:10-12

**"శకు నముచెప్పు సోదెగానినైనను, మేఘ శకునములనుగాని సర్ప శకునములను గాని చెప్పు వానినైనను, చిల్లంగివానినైనను, మాంత్రికునినైనను, ఇంద్రజాలకునినైనను కర్ణపిశాచి నడుగువానినైనను, దయ్యములయొద్ద విచారణచేయు వాని నైనను మీ మధ్య ఉండనియ్యకూడదు. వీటిని చేయు ప్రతివాడును యెహోవాకు హేయుడు."**

అవును! ఇచ్చుట మనం చూస్తున్న దేవుని స్పష్టమైన ఆజ్ఞ మాంత్రికులకు విరోధముగా, జోతిష్యాలు మరియు ఇతర దయ్యముల యొద్ద విచారణ చేయువారు దేవుని ద ృష్టికి చాలా హేయమైనవారు.

**అందుకే సౌలు రాజు కూడా దేవుని యొక్క ఆజ్ఞను చట్టపరంగా అమలు చేసియున్నాడు.**

## అయితే తరువాత అతనికి జరిగినది ఏమిటి?
## సౌలు రాజులో ఈ యొక్క మార్పునకు కారణం ఏమి?

దానికి జవాబుగా క్రింది వాక్యం చదువుకుందాం.

### 1 సమూయేలు. 16 :14

**"యెహోవా ఆత్మ సౌలును విడిచిపోయి యెహోవా యొద్దనుండి దురాత్మయొకటి వచ్చి అతని వెరపింపగా"**



## అక్కడ ఇదే జరిగింది!

సౌలు దేవుని ఆజ్ఞకు లోబడ లేదని నమోదు చేయబడింది (1 సమూయేలు. 15:10,11) అమాలేకీయులను సంపూర్తిగా నాశనం చేయమన్న ఆజ్ఞను సౌలు పాటించ లేదు.

అందుకే సమూయేలు ప్రవక్త ద్వారా కూడా దేవుడు మాట్లాడడం నిలిపివేసాడు. (1.సమూయేలు. 15:35) అతని లోబడని తత్వాన్ని బట్టియే ఇది జరిగింది.

సౌలు రాజు దేవుని ఆత్మను కోల్పోయిన వాడుగా చూస్తున్నం మరియు అతనిలొ ఈ గొప్ప మార్పునకు కారణం కూడా దేవుని యొక్క ఆత్మేనని క్రింది వాక్యంలో కూడా చదువుకుందాం.

### 2 తిమోతి. 1:7

**"దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు."**

అవునండి! సౌలు రాజు దేవుని స్వరాన్ని వినే ఆత్మను కోల్పోయాడు మరియు లోకానుసారమైన మనుష్యున్ని నమ్మడం ప్రారంభించాడు ఇతని గత విషయాలను చూచునప్పుడు మనకు అవగాహన వచ్చి ఉటుంది. మనం పరిశుద్ధగ్రంథంలో ధ్యానించుకుందాం.

### 1 సమూయేలు. 28 :10,11

**"అందుకు సౌలుయెహెూవా జీవముతోడు దీనినిబట్టి నీకు శిక్ష యెంత మాత్రమును**

**రాదని యెహోవా నామమున ప్రమాణముచేయగా ఆ స్త్రీనీతో మాట లాడుటకై నేనెవని రప్పింపవలెనని యడుగగా అతడుసమూయేలును రప్పింపవలెననెను."**

ఆ మంత్రగత్తె భయంగలదై తన రక్షణ కొరకు సౌలు రాజు వద్ద హామి తీసుకొని ప్రమాణం చేయించుకుంటుంది మరియు తరువాత ఆమె ప్రశ్నిస్తున్నది ఎవరి మరణంచిన ఆత్మను నేను మరలా పైకి తీసుకొని రావలెను?

అని తరువాత ఏమి జరిగిందని చదువుకుందాం క్రిందివాక్యంలో.


## 1 సమూయేలు. 28 :12

**"ఆ స్త్రీ సమూ యేలును చూచి నప్పుడు బిగ్గరగా కేకవేసినీవు సౌలువే నీవు నన్నెందుకు మోసపుచ్చితివని సౌలుతో చెప్పగా"**

ఇప్పుడు ఆ స్త్రీ సమూయేలును చూచిన వేంటనే బిగ్గరగా కేకవేస్తు ఇది సౌలు రాజు అని గుర్తింపును గ్రహంచింది.

## ఇది ఎలా జరిగింది?

దీనికి సమాదానం సులభం! సమూయేలు యొక్క ఆత్మను సౌలు రాజును పేరుతో సాధారణముగా ముందు పిలుస్తున్నట్లే ఇప్పుడును పలకరించి వుంటుంది.




బహుశా "నీకు సమాదానము సౌలు రాజు" అని వుండవచ్చు.
తరువాత కొనసాగిదాం క్రింది వాక్యం చదువుకొని.

## 1 సమూయేలు.28 :13,14

**"రాజునీవు భయపడవద్దు, నీకు ఏమి కనబడినదని ఆమె నడుగగా ఆమెదేవతలలో ఒకడు భూమిలోనుండి పైకి వచ్చుట నేను చూచుచున్నాననెను. అందుకతడుఏ రూపముగా ఉన్నాడని దాని నడిగి నందుకు అదిదుప్పటి కప్పుకొనిన ముసలివాడొకడు పైకి వచ్చుచున్నాడనగా సౌలు అతడు సమూయేలు అని తెలిసికొని సాగిలపడి నమస్కారము చేసెను."**

దయచేసి గమనించండి బహు జాగ్రత్తగా..!

ఇక్కడ అంతటిలోను సౌలు రాజు సమూయేలును చూడనే లేదు..!



అవును! సౌలు రాజు ఆమెను ఏమి చూచిందో అడుగుచున్నడే గాని ఇతడుగా దేనిని చూడలేదు ఈ మాటను గమనించండి.

➡ **"నీకు ఏమి కనబడిందని ఆమె నడుగగా"**

మరలా క్రింది వాక్యంలో చదువుకుందాం.

➡ **"ఏ రూపముగా ఉన్నాడని దాని అడిగినందుకు."**

ఆ స్త్రీ సాధారణమైన గుర్తింపు చిహ్నాలను ప్రవక్తయగు సమూయేలు యొక్క వేషదారనను వివరిస్తుండగా సౌలు రాజు అంటున్నాడు.

**"దుప్పటి కప్పుకొని ముసలి వాడొకడు పైకి వచ్చు చున్నాడనగా."**

అవును! దుప్పటి అనునది ఆనాటి కాలంలో ప్రవక్తలు ధరించు చున్నందున అది గుర్తింపుగా వుంది.

గుర్తు తెచ్చుకుందాం ఎలియా దుప్పటిని **2 రాజు.2:13** లో ప్రస్తుతం మనం సౌలు రాజు సమూయేలు ఆత్మతో సంభాషించడం చదువుకుందాం.

## 1 సమూయేలు.28 :15

**"సమూయేలునన్ను పైకిరమ్మని నీ వెందుకు తొందరపెట్టితివని సౌలు నడుగగా సౌలునేను బహు శ్రమలోనున్నాను ఫిలిష్తీయులు నా మీదికి యుద్ధమునకు రాగా దేవుడు నన్ను ఎడబాసి ప్రవక్తల ద్వారానైనను స్వప్నములద్వారానైనను నా కేమియు సెలవియ్యకయున్నాడు. కాబట్టి నేను చేయవలసిన దానిని నాతో తెలియజెప్పుటకై నిన్ను పిలిపించితిననెను."**

తరువాత సమూయేలు ఆ మంత్రగత్తె యొక్క స్త్రీ నోటి ద్వారా సౌలు రాజుతో మాటలాడు చున్నాడు.

దేవునికి విరోధముగా సౌలు రాజు చేసిన ప్రతీ కార్యమును మరలా చెప్పుచున్నప్పుడు.



తరువాత సౌలు రాజు అతని సలహాలు, సూచనలు లేక ఆలోచనలు మరియు మార్గదర్శకమును అభ్యర్తిస్తున్నాడు ఫిలిష్తీయులతో యుద్ధ పరిస్థితిలో ఏమి చేయాలన్న సంగతులు గురించి.

సమూయేలు దానికి జవాభిస్తూ ప్రవచనంగా చెప్పుచున్నాడు దీనిని క్రింది వాక్యంలో చదువుకుందాం.

## 1 సమూయేలు.28 :18,19

**"యెహోవా ఆజ్ఞకు నీవు లోబడక, అమాలేకీయుల విషయములో ఆయన తీక్షణమైన కోపము నెరవేర్చక పోయిన దానినిబట్టి యెహోవా నీకు ఈవేళ ఈ ప్రకారముగా చేయు చున్నాడు. యెహోవా నిన్నును ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయుల చేతికి అప్పగించును యెహోవా ఇశ్రాయేలీ యుల దండును ఫిలిష్తీయుల చేతికి అప్పగించును రేపు నీవును నీ కుమారులును నాతోకూడ ఉందురు అని సౌలుతో చెప్పగా"**

ఇచ్చట సమూయేలు ఒక ప్రవచనంగా సౌలు భవిష్యత్తును గూర్చి చెప్పుచున్నాడు. రేపు నీవును నీ కుమారులను నాతో కూడా ఉందురు అతని మరణ స్థితిని తెలుపుతూ చెప్పుచున్నాడు.

సమూయేలు ఆత్మ, సౌలు రాజుకు సహాయానికి హేతువుగా ఒక ప్రవచనం పలికింది.

## ఈ ప్రవచనం నెరవేరిందా?

క్రింది వాక్యంలో చదివి చూద్దాం ఫిలిష్తుయులతో యుద్ధ వివరణను.

## 1 సమూయేలు.31 :1-3


**"అంతలో ఫిలిష్తీయులు ఇశ్రాయేలీ యులతో యుద్ధముచేయగా ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల యెదుటనుండి పారిపోయిరి. గిల్బోవ పర్వతమువరకు ఫిలిష్తీయులు వారిని హతము చేయుచు సౌలును అతని కుమారులను తరుముచు, యోనాతాను, అబీనాదాబు, మెల్కీషూవ అను సౌలుయొక్క కుమారులను హతము చేసిరి. యుద్ధములో సౌలు ఓడిపోవుచుండగా అతడు అంబులువేయువారి కంటబడి వారిచేత బహు గాయముల నొందెను."**

ఫిలిష్తీయులతో యుద్ధమైన వెంటనే సౌలు రాజు అపజయము పొంది అతనునూ అతని కుమారులును చంపబడుతున్నారు.


సమూయేలు చెప్పిన ప్రవచనం నెరవేరినట్లు అనిపిస్తుంది కాని వేచిచూద్దాం..
పరిశుద్ధ గ్రంథమందు కనుగొందం.

**2 సమూయేలు.2 :8-10**

"నేరు కుమారుడగు అబ్నేరు అను సౌలుయొక్క సైన్యాధిపతి సౌలు కుమారుడగు ఇష్బోషెతును మహ నయీమునకు తోడుకొని పోయి, గిలాదువారిమీదను ఆషేరీయులమీదను యెజ్రెయేలుమీదను ఎఫ్రాయిమీయులమీదను బెన్యామీనీయులమీదను ఇశ్రాయేలు వారిమీదను రాజుగా అతనికి పట్టాభిషేకము చేసెను. సౌలు కుమారుడగు ఇష్బోషెతు నలువదేండ్లవాడై యేల నారంభించి రెండు సంవత్సరములు పరిపాలించెను అయితే యూదావారు దావీదు పక్షమున నుండిరి."




గమనించండి....



సౌలు కుమారులలో ఒకడు మరణించలేదు
అతనే ఇష్బోషేతు...!!

ఇతను రాజుగా వచ్చి చాలా కాలమైన తరువాత హతమార్చుబడ్డాడని
**2 సమూయేలు.4:8** చదువుకుందాం.

అప్పుడు సౌలు రాజు కుమారులలో ముగ్గురు మరణించారు కాని, ఒకడు బ్రతికి యున్నాడని చూస్తున్నం.

సౌలు రాజు యొక్క కుమారులను క్రింది వాక్యంలో చూడవచ్చును.

**1 సమూయేలు. 14 :19**

**"సౌలునకు పుట్టిన కుమారుల పేర్లు ఏవనగా, యోనా తాను ఇష్వీ మెల్కీషూవ...."**

అవునండి! ఇష్వినే ఇక్కడ మనం చూస్తున్న ఇష్బోషేతు..!

ఇచ్చట సమూయేలు ఆత్మ యొక్క ప్రవచనం 90-95% మాత్రమే నెరవేరింది.

**దేవుని పరిశుద్ధ ప్రవక్త సమూయేలు యొక్క ప్రవచనం కేవలం 90 నుంచి 95% మాత్రమే నెరవేరుతుందా?**

**ఎప్పుడూ కాదు**

## అయితే ఈ సమూయేలు ఎవరు?

మరెవరో కాదు అపద్దమునకు తండ్రి యైన సాతాను.

- సమూయేలు లాగ నటించడం మరియు వంచించడం చేస్తున్నడు.
- దుష్టుడు తన మొదటి అపద్దమును బలపరుస్తూ ప్రచారముగా చేపడుతూ వస్తున్నాడు. **ఆదికాండము. 3:4**

అదే విధంగానే ఇక్కడ ప్రవక్తయైన సమూయేలుగా చిత్రీకరించుకోవడమే కాకుండా ప్రవచనం కూడా పలుకుచున్నాడు. సౌలు రాజుతో ఫిలిష్తీయులతో చేయు యుద్ధ సమాచారాన్ని పరిస్థితులకు తగిన విధంగా చాలా పొందికైన మాటలు పలుకుచున్నాడు.

ఇదే కాకుండా అనాటి కాలంలో రాజులు యుద్ధరంగ మందు తన సైన్యాన్ని శత్రు రాజుపైకి నేరుగా యుద్ధం చేయడానికి నడిపించేవారు కావున కుమారులు కూడా తన తండ్రి కుడి ప్రక్కనే యుంటారు. రాజుకి హాని కలిగితే తనతో ఉన్నటువంటి కుమారులకి కూడా ప్రాణ హాని సంభవిస్తుంది.

కావున ఇవన్నియు సాతాను తన ఆలోచనలతో అంచనాలు వేసుకొని ముందు జరుగబోవు సంగతులను మెరుగుపరుస్తూ ఎలా జరుగుతుందో

వివరిస్తున్నాడు కానీ తాను ఊహించి అంచనాలు వేసినది 100% కచ్చితంగా జరుగనేరదు.

అతని అంచనాలు సఫలం కాలేదని మరియు అది మోసము అని తరువాత జరిగిన కార్యాలే బయలుపరుస్తున్నది.

కొన్ని వేల సంవత్సరాలుగా సాతాను జోతీష్యుల ద్వారా మరియు సోది చెప్పే వారిచే జరుగబోవు కార్యాలను ముందుగానే ప్రవచనాలుగా చెబుతూ తన అధికారాన్ని, బలాన్ని పొందుకొనుచున్నాడు.

వీడు ఒకరి జీవితంలో జరిగిపోయినటువంటి కార్యాలను కచ్చితంగా తెలుసుకొని వాటిని అధికారికంగా చేసుకొని దానికి అనుకూలంగా భవిష్యత్తును జరుగబోవు కార్యాలను తెలియపరుస్తాడు కావున అది ఎన్నటికి 100% సఫలం కానేరదు ఎందుకంటే దేవుడు మాత్రమే కచ్చితమైన భవిష్యత్తును తెలిసినవాడు – **యెషయా:46:10,42:9**

**అదేవిధంగా ఇక్కడ కూడా సమూయేలు ప్రవక్తలాగ వేషదారణ కల్గి సౌలు రాజును మోసపరుస్తూ వశపరచుకొనుచున్నాడు..**

కాని మనం ఈ యొక్క సంగతులను గుర్తించడానికి సమర్థులుగా వున్నాం ఎందుకంటే పరిశుద్ధ గ్రంథమందు **"ఇచ్చట కొంచెము అచ్చట కొంచెము"** అన్న శ్రేష్టమైన తాలపు చెవిని అన్వయించి చాలా చక్కగా చదువుకొనుచున్నాం.

ఇప్పుడు రెండవ భాగముగా ధ్యానించుకుందాం.

**2**

## మత్తయి:17:1-3

**"ఆరు దినములైన తరువాత యేసు పేతురును... యాకోబును అతని సహోదరుడైన యోహానును వెంట బెట్టుకొని యెత్తయిన యొక కొండమీదికి ఏకాంతముగా పోయి వారి యెదుట రూపాంతరము**

పొందెను. ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను. ఇదిగో మోషేయు ఏలీయాయు వారికి కనబడి ఆయనతో మాట లాడుచుండిరి.”



ఇచ్చట యేసు రూపాంతరము చెందిన సంఘటనను నమోదు చేసియున్నారు. **“మోషేయు ఏలియాయు వారికి కనబడిన ఆయనతో మాటలాడుచుండిరి.”**

**ఇచ్చట వ్రాయబడినదేమిటి?**

**చాలా మంది అనుకొనుచున్న విధంగా ఏలియాయు, మోషేల ఆత్మలు వారికి కనిపించిందా?**

అయితే ఇది పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడి యున్న సిద్ధాంతానికి అనగా ఆత్మలు మరణిస్తుంది మరియు మరణం తరువాత జీవము లేదు అన్న వాక్యానికి వ్యతిరేకముగా ఉన్నది.

దీనికి సమాధానం మనం చూడడానికి ముందు తెలుసుకోవలసిన ఆశక్తి కరమైనది ఏమిటంటే యోహాను, యాకోబు మరియు పేతురు అనే ముగ్గురు అపోస్తలులు మోషేను మరియు ఎలియాను ఎలా గుర్తు పెట్టగలిగారు? అన్నదే.

ఆనాటి కాలంలో చిత్రపటాలు కూడా కనుగొనబడలేదు!

**కావున వారు మోషేను మరియు ఏలియాను ఎలా గుర్తించగలిగారు?**

మంచిది దీని సమాధానానికి ఆధార వాక్యంగా కనుగొంటాం 3వ వాక్యంలో

"ఇదిగో మోషేయు
ఏలియాయు వారికి కనబడి
ఆయనతో
మాటలాడుచుండిరి."



**అవునండి! వారి యొక్క సంభాషణ విధానంలో యేసు వారి యొక్క పేర్లతో వారిని పలకరించి యుండినందువల్ల ఒకరితో ఒకరు మాట్లాడడంలో వారిని గుర్తించవచ్చును.**

ఆ యొక్క సంభాషణను వీరు చూస్తున్నారు మరియు వింటునారు కావున యేసుతో మాట్లాడుతున్నది ఇద్దరు మనుష్యులని వీరి పేర్లను గుర్తించడానికి కూడా వారి ఆలోచనకి అంతుచిక్కింది ఇప్పుడు పరిశుద్ధ గ్రంథం తెలియపరచుచున్న ఆత్మకు కూడా మరణం సంభవిస్తుంది అన్న సిద్ధాంతాన్ని పై సంఘటన ఏ విధంగా వ్యతిరేకించుచున్నది.

మోషే మరియు ఏలియాలు నిజంగా మరణించి వుంటే వారి యొక్క

**ఆత్మలు ఎలా జీవిస్తున్నది?**

అయితే యేసువారి మాటలలో దీనికి సమాధానం చూద్దాం.

**మత్తయి: 17:9**

**"వారు కొండ దిగి వచ్చుచుండగామనుష్యకుమారుడు మృతులలోనుండి లేచువరకు ఈ దర్శనము మీరు ఎవరి తోను చెప్పకుడని యేసు వారి కాజ్ఞాపించెను."**

అవును ! ఇచ్చట మనకొక ఆధారముగా తాలపుచెవి ఉన్నది **"ఈ దర్శనము మీరు ఎవరితోను చెప్పకూడదని"** పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడియున్న అనేకమైన దర్శనము లాగ ఇది కూడా ఒక దర్శనమే. అనగా, ప్రకటన గ్రంథములో, **2 కొరంథీ. 12:1-4** లో



అపోస్తలుడైన పౌలు దర్శనము, మరియు **అపో. 10:10-16** లో అపోస్తలుడైన పేతురు దర్శనము మొదలైన దర్శనములు.

**ఒక దర్శనము నిజము కాదు గాని దృశ్యచిత్రము వంటిది అని మీకు తెలుసా?**

ఈ రోజుల్లో మనం ప్రతి రోజు దర్శనములు చూస్తున్నాం చాలా రకములైన దర్శనములు, మన ఇంటిలోనే అవునండి : అదే దూరదర్శిని (**T.V**)

అవునండి! మరణించిన అనేకులును మాట్లాడడం, నడవడం మరియు

నృత్యం చేయడం మనం చూస్తున్నాం !


**ఇది వాస్తవమా? వీరు నిజంగా బ్రతికి యున్నారా ?**

**కచ్చితంగా కాదు ! ఇవన్నియు దర్శనములు !**

**కావున... ఈ దర్శనమునకు గల భేదమేమి?**

ఇది రాబోయేటటువంటి దేవుని రాజ్య ప్రాతినిధ్యపు సంబంధమైన చిత్రం ఈ యొక్క భూమిపై రాజుల రాజును మరియు ప్రభువుల ప్రభువును నైన యేసుక్రీస్తు వారి ఆధీనంలో జరుగు పరిపాలన. ఇది రెండు దశలుగా ఉంది.

**మోషే** కంటికి కనిపించే పరిపాలన దశను సూచిస్తుంది. లేక యేసు ప్రభువుకి ముందు ప్రాచీన ఘనులలో ఎవరైతే దేవునికి విశ్వాస పాత్రులుగా ఉన్నారో వారు మానవ పరిపాలకులుగా వుంటారన్న దానిని సూచించుచున్నది.



**ఏలియా** అదృశ్యమైన పరిపాలన దశ లేక ఆత్మీకమైన దశ, సంఘము లేక యేసు తరువాత విశ్వాస పాత్రులు ఆత్మీకమైన పాలకులుగా వుంటారన్న దానిని సూచించుచున్నది.

యేసు యొక్క పరిపాలన అనగా వీరినిద్దరిని సమన్వయ పరచు విధాన్ని సోదహరణముగా వారి సంభాషణను సూచించుచున్నది.

మన పాఠంలో మూడవ భాగమును ధ్యానించుకుందాం క్రింది వాక్యంతో.

3

**లూకా. 23:43**

**“అందు కాయన వానితోనేడు నీవు నాతోకూడ పర దైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నా ననెను.”**

చాలా ప్రాముఖ్యమైన ప్రసిద్ధి చెందిన మాట మనం ప్రతి శుభ శుక్రవారం(గుడ్ ఫ్రై డే) రోజు గుర్తు చేసుకుంటాం. ఇది సహజమైన ఆలోచనా పశ్చ్యాతాప పడిన దొంగ యేసుతో పరదైశులోనికి అడిగి పరలోకంలోకి ప్రవేశిస్తాడు, అదికూడా అదే రోజు !

**ఇది నిజమేనా?**

చదువుకున్న విధంగా మనం చూద్దాం క్రింది వాక్యంలో.

**లూకా. 23:42**

**“ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను.”**



ఈ దోంగ యొక్క అభ్యర్తనను గమనించండి.

**"నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనుము"**

**చాలా మంది అనుకొను రీతిగా ఈ యొక్క దోంగ అభ్యర్థిస్తున్నది, పరలోకానికి కాదుగాని, యేసుక్రీస్తు రాజ్యములో ఒక అనుకూలమైన స్థలం కోసం మాత్రమే.**

కొన్ని తమిళ భాషల్లోని పరిశుద్ధ గ్రంథంలోను మరియు **KJV** లోను అనువాదం చేయునప్పుడు యేసు ఆ దొంగ "ప్రభువా" అని సంభోదించినట్లు తప్పుడుగా లేక పొరపాటుగా తర్జుమా చేయడం జరిగింది.

అయితే **NIV** గ్రంథం ప్రకారం ఈ వాక్యాన్ని పరిశీలిస్తే ఆ దొంగ నిజంగా "యేసూ" అని పిలిచి నట్లు వ్రాయబడింది.

వాస్తవంగా ఆ దొంగ ప్రభువుగా గుర్తించ లేదు!

కాగా పరిశుదాత్మను పొందుకున్నాడా? **1 కొరింథీ. 2:14** ప్రకారం అయితే యేసు మరణం వరకు అది అనుగ్రహంపబడలేదు, అనగా ఆయన పునరుత్తానుడై, నలబై రోజులు ఆత్మ వశుడై శిష్యులతో తిరుగుతూ మరలా పరలోకానికి ఆరోహనమైనాడు. పెంతుకోస్తు దినం వరకు అనగా 10 రోజులు తరువాత పరిశుద్దాత్మ వస్తుందని వాగ్దానం మాత్రమే కలిగియున్నారు.

అయితే ఆ దొంగ పరిశుద్దాత్మ లేకుండా యేసుని ఎలా ప్రభువుగా పిలుస్తాడు?

**దీనిని అనుసరించి ఇది చాలా ముఖ్యమైన విషయముగా పరిగణ లోనికి తీసుకోవాల్సివుంది.**


అపోస్తలులు మరియు తన శిష్యులు యేసుని తాము పరలోకం కావాలని అడుగలేదు అయినప్పటికి యేసు తానే వారికి వాగ్దానం చేస్తున్నాడు

**యోహాను. 14:3**

**"నేను వెళ్లి ...... నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును."**

వాస్త వానికి పరలోకం వెళ్ళాలని ఎటువంటి ఆలోచనగాని కోరికలు గాని లేవు అయితే వారు 31/2 సంవత్సరాలుగా

యేసుని వెంబడించుటలో గల ఉద్దేశ్యము క్రింది వాక్యంలో కనుగొంటాం.



**అపో. 1:6**

**"కాబట్టి వారు కూడివచ్చినప్పుడుప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అను గ్రహించెదవా? అని ఆయనను అడుగగా ఆయన"**

అవునండి! వారి ఉద్దేశాలు చాలా తేటగా కనిపిస్తున్నాయి.

వారు ప్రపంచంలోనే ఘణమైన దేశంగా ఇశ్రాయేలు దేశం మారి భూలోక సంబంధమైన రాజ్యం కోసం వారు ఎదురు చూస్తున్నారు. అందుకే వారు తమ కాలములో తర్కకములతో మరియు జగడములతో తమలో తామే ఎవరు గొప్ప గౌరవనీయులు ఆ భూలోక సంబంధమైన పరిపాలనలో అని వారు కోరుకొనుచున్నారు.

క్రింది వాక్యంలో కూడా చదువుకుందాం.

**లూకా. 22:24**

**"తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టగా"**

అవునండి! అపోస్తలులు గాని మరియు శిష్యులు గాని పరలోకంను గ్రహంచలేదు లేక పరలోక కోరికలను పరిశుద్ధాత్మ ప్రోక్షింప/కుమ్మరింప

బడుకాలము వరకు అనగా పెంతెకోస్తు దినము వరకు వీరికి లేదు.

**ఇలాంటి సందర్భంలో ఆ దొంగ ఎప్పుడైనా యేసును ప్రభువుగా గుర్తించలేదు మరి ఎలా పిలుస్తాడు?**

## వాస్తవానికి అక్కడ ఏమి జరిగిందంటే..?

క్రింది వాక్యం చదువుకుందాం

**మత్తయి. 27:44**

**"ఆయనతో కూడ సిలువవేయబడిన బందిపోటుదొంగలును ఆలాగే ఆయనను నిందించిరి."**

ప్రారంభంలో ఇద్దరు దొంగలు కూడుకొని ప్రభువును అవమానించారు ఇది మరొక వాక్యంలో కూడా వ్రాయబడింది **మార్కు. 15:32** లో కొంత సమయం తరువాత యేసును గమనించి చూచిన తరువాత వారిలో ఒకడు యేసు యొక్క దోషములేని తత్వాన్ని గమనించాడు అని

క్రింది వాక్యంలో చదువుకుంటాం.

**లూకా. 23:40,41**

**"అయితే రెండవవాడు వానిని గద్దించినీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే మనము చేసినవాటికి తగిన ఫలము పొందు చున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి"**



అవునండి! ఆ దొంగ యేసు తలపై ఉన్న పై విలాసమును చూచాడు
క్రింది వాక్యంలో చదువుకుంటాం.

**లూకా. 23:38**

**"ఇతడు యూదుల రాజని పైవిలాసముకూడ ఆయనకు పైగా వ్రాయబడెను."**

మరొక వాక్యం కూడా చదువుకుందాం.

**యోహాను. 19:19**

**"మరియు పిలాతుయూదులరాజైన నజరేయుడగు యేసు అను పైవిలాసము వ్రాయించి సిలువమీద పెట్టించెను."**

అవును! ఈ నాటికి కూడా సిలువ చిత్ర పటాల మీద ప్రారంభ అక్షరాలుగా **"INRI"** అని వ్రాసి ఉండడం చదువుతాం.

ఈ **INRI** అను లాటిన్ ప్రారంభ అక్షరాలు నజరేయుడగు యేసు యుదుల రాజు అను పదాలకు.


| I | N | R | I |
|---|---|---|---|
| Isus | Nazarainus | Rex | Idurum |
| **యేసుజి** | **నజరేయుడగుజి** | **రాజుజి** | **యుదులజి** |

దీనికి తోడుగా ఆ దొంగ పిలాతు నొద్ద విచారణ జరుగు స్థలమందు సంప్రదించి నప్పుడు యేసుని గురించి వినివుంటాడు మరియు గమనించియుంటాడు.
క్రింది వాక్యంలో నమోదు చేయబడియున్నది.

**యోహాను. 18:36,37**

**"యేసు నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను.**

**అందుకు పిలాతునీవు రాజువా? అని ఆయనను**
**అడుగగా యేసునీవన్నట్టు నేను రాజునే**
**సత్యమునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని**
**ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని"**



అవునండి!
ఇదంతయు ఆకరి
క్షణంలో యేసును
అడుగుచున్నాడు
యేసు తలకు పైగా
బిగించి వుంచిన పై
విలాసము చూచాడు
ఇదంతయు
గమనించాడు,
ఎలాగంటే ఇతనొక
రాజు మరియు
ఇతనికి
రాజ్యము వుంది అని గ్రహించాడు కాబట్టి తనను జ్ఞాపకం చేసుకొనమని
తనకు అనుకూలమైన అభ్యర్ధనను చేసుకున్నాడు.

**దీనితో పాటు అతను అడిగితే నష్టం యేమియు లేదనుకొని అడిగాడు**
**కాని దాని వెంటనే యేసు రాజ్యం వచ్చిందా?**

**➡ దీనికి సమాధానం లేదు!!**

మరియు దొంగ తాను వేడుకొనిన అభ్యర్ధన కోసం ఎదురుచూస్తున్నాడు

మనం చదువుకున్నాం యేసు మాత్రమే వెళ్ళాడు గానీ తాను అడిగిన కోరికను
ఆ దినంలో దొంగ కూడా పొందుకోలేదు.

**అపో. 2:31**

**"క్రీస్తు పాతాళములో విడువ బడలేదనియు, ఆయన శరీరము కుళ్లిపోలేదనియు దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను."**



అవునండి! యేసు మూడు రోజులు పాతాలములోనే ఉన్నాడు మరియు ఆయనకు పునరుత్థానం మూడు రోజుల తరువాత జరిగింది ఈ యొక్క సంగతులను సులభంగా అర్థం చేసుకోవాలంటే మరియు దాని సంధర్భాన్ని తెలుకోవాలంటే ఒక వాక్యంలో కామా "," కి ఎంత ప్రాముఖ్యత ఉన్నదో తెలియపరచు వాక్యం చదువుకుందాం.

**లూకా. 23:43**

**"అందు కాయన వానితోనేడు నీవు నాతోకూడ పర దైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నా ననెను."**

యేసు ఆ దొంగకి హామి ఇస్తున్నాడు **"నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను"** ఈ వాక్యం మనకు సూచిస్తున్నది యేసు ఇచ్చిన హామిని మరియు అభయాన్ని .

➡ **"నీవు నాతో కూడా పరదైసులో ఉందువని"**

(దేవుని యొక్క రాజ్యం **2 కొరింథి. 12:4**)

ఈ కమా "," అనునది ఒక వాక్యం యొక్క అర్థాన్ని మార్చ గలుగుతున్నది కాని గుర్తించవలసిన విషయం ఏమిటంటే పురాతన రాతి ప్రతులలో కూడా ఈ పదాల మధ్య విరామం లేదు.

**ఉదాహరణ: 1**

**"అందుకాయన వానితో నిశ్చయముగా నేడు నీతో చెప్పుచున్నాను నీవు నాతో కూడా పరదైశులో వుందువని"**

నిశ్చయముగా ఇచ్చట వెంటనే ఆ రోజే దొంగ పరదైశులో ప్రవేశించాడని దేవుని రాజ్యంలో ప్రవేశించాడని, కాని దేవుని రాజ్యం సుమారు 2000 వేల సంవత్సరాలకు పైగా అవుతున్న స్థాపింపబడలేదంటే ఆ దొంగ ఎలా ఆ రోజే ప్రవేశించగలిగి వుంటాడు?

కావున దానికి ఆస్కారం లేదని మనం చూస్తున్నాం.

**ఉదాహరణ: 2**

**"అందుకాయన వానితో- నిశ్చయముగా నేడు నీతో చెప్పుచున్నాను, నీవు నాతో కూడా పరదైశులో వుందువని"**

పై వాక్యంలో చాలా కచ్చితమైనటువంటి అర్థాన్ని ప్రభువు పలికిన మటలో మనం గ్రహిస్తాం. దేవుని రాజ్యం వచ్చిన తరువాతనే దొంగకు కూడా ఆశీర్వాదం కలుగుతుందే గాని ఆ రోజే ., వెంటనే ., అని అతనికి చెప్పలేదు.

గమనించండి ఆంగ్లంలో కమాన్ని (,) మార్చడం వల్లనే వాక్య అర్థం పూర్తిగా మారిపోయింది.

**ఉదాహరణకు:** 1) KILL HIM NOT, SPARE HIM.

2) KILL HIM, NOT SPARE HIM.

పై వాక్యాలు రెండూ ఒకటేలా ఉన్నా ఒక కామ "," దాని యొక్క పూర్తి అర్థాన్నే మార్చేస్తున్నది.

పరిశుద్ధ గ్రంథం **హుగో**(**HUGO**) అనే మతాధిపతి 1236 క్రీ.శ లో పరిశుద్ధ గ్రంథాన్ని అధ్యాయాలుగా విడదీసి యుంచాడు. తరువాత **రబ్బినాథన్** అధ్యాయాల నుంచి వాక్యాలుగా విడగొట్టి పెట్టగా దీనిని స్టీవన్స్ అనే అతను **క్రీ.శ 1555** లో ఆంగ్ల ముద్రణ కొరకు స్వీకరించాడు.


ఇక్కడ ఈ యొక్క దొంగ కూడా మరణంచి తిరిగి లేచి, అంటే ప్రభువు రెండవ రాకడ యందు పునరుత్థానం పొంది అతనికి తగిన స్థానాన్ని తప్పకుండా పొందుకుంటాడు.

**రోమా. 14 :11**

**"ప్రతి మోకాలును నా యెదుట వంగును,ప్రతి నాలుకయు దేవుని స్తుతించును.."**

ఇలాంటి వాక్యాలను కూడా అతను మరణానికి ముందు చివరి దశలో ఉన్నప్పుడు గుర్తు చేసుకుంటున్నాడు.

పరిశుద్ధ గ్రంథ మందు నమోదు చేయబడిన ప్రతి ప్రణాళికను, దేవుని యొక్క రాజ్యంలో ప్రజల స్థితి గతులను ఆయన సిలువపై మరణ స్థితిలో వుండి ఆ చివరి దశలో బహు వేదనకరమైన స్థితిలో ఈ లాంటి వాక్యాలను కూడా అతను పలుకుతున్నాడంటే నిజంగా ఆనందించగలిగినదే.



**అవునండి నిజంగా ఆయన రాజ్యాన్ని భూమి మీద ఆయన మహిమ కరమైన రాజ్యాన్ని గుర్తుచేసుకున్నాడు.**

ప్రస్తుతం మన పాఠ్యధ్యానంలో నాల్గవ భాగాన్ని చూద్దాం.

4

## 1 థెస్సలోనీకయులకు. 5:23

**“....మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందా రహి తముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక.”**

### దీని యొక్క అర్థమేమి?

మనం చదువుకున్న ప్రకారం మానవునికి విడివిడిగా ఆత్మయు, జీవమును, మరియు శరీరమును కలిగియున్నదని అర్థం ఇస్తున్నదా?


దయచేసి గమనించండి థెస్సలోనీయుల సంఘములో చాలామంది సభ్యులు ఉన్నట్లు సూచిస్తున్నది కాని అందరూ కూడా ఒకేఒక్క ఆత్మను, జీవమును మరియు శరీరమును కలిగియుండాలని సూచించుచున్నది.

### ఎందుకు? మరియు ఎలా?

ఈ యొక్క పత్రికను థెస్సలోనియులలో ఉన్న సంఘపు వారితో ఒక వ్యక్తికి మాత్రం ఇది వ్రాయబడలేదు ఈ విషయాలను క్రింది వాక్యంలో చదువుకుందాం.

### 1 థెస్స. 1:1

**“తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసుక్రీస్తు నందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు పౌలును, సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది. కృపయు సమాధానమును మీకు కలుగును గాక.”**



ఇచ్చట ఒక వ్యక్తికి మాత్రం సూచిస్తూ వ్రాయబడలేదు కాని సంఘములో ఉన్న అందరికి వ్రాస్తున్నట్లు సూచించు చున్నది.

కచ్చితంగా థెస్సలోనియ సంఘములో ఒకరి కన్నా ఎక్కువ మంది ఉన్నారు కావున మనం ఈ యొక్క వాక్యాన్ని చదువుకుంటాం.

**" మీ ఆత్మీయు, జీవమును శరీరమును...."**

సంఘములో అనేక మంది ఉన్నప్పటికి అందరూ ఒక్క ఆత్మను ఒక్క జీవమును మరియు ఒక్క శరీరాన్ని ఎలా కలిగియుంటారు?

ఇది వేరు వేరు కాదు ఒకటే అని ఎలా చెప్పగలమంటే క్రింది వాక్యంను తీసి చూద్దాం

**ఎఫెస్సీ. 4:4**

**"శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే ఆ ప్రకారమే మీ పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి."**

**ఇచ్చట చూసారండి ?**

అవునండీ! సంఘము ఒక్క శరీరాన్ని మరియు ఒక్క ఆత్మను కలిగియున్నది తరువాత వాక్యం కూడా చదువుకుందాం.

**అపో. 4:32**

**"విశ్వసించినవారందరును ఏకహృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదుబీ వారికి కలిగినదంతయు వారికి సమష్టిగా ఉండెను."**

అవునండి! సంఘము కూడా జీవించుచున్న ఒక శరీరంగాను మరియు ఒక్క ఆత్మ గాను ఉన్నది.

**కావుననే అపోస్తలుడైన పౌలు సంఘములో ఉన్న సమస్త వ్యక్తులను సూచిస్తు ఈ వాక్యాలను థెస్సలోనియుల సంఘమునకు వ్రాస్తున్నాడు మనం చూస్తున్నాం ఆత్మ యొక్క మరణము పరిశుద్ధ గ్రంథ సిద్ధాంతాల ప్రకారం పాత నిబంధనలోను మరియు క్రొత్త నిబంధనలోను సంపూర్తిగా అనుసరించునట్టిదిగా ఉన్నది.(కీర్తనలు.22:29)**

చివరిగా మరి కొంత సందేహాలను మానవ ఆత్మ యొక్క స్వభావాలు పరిశుద్ధ గ్రంథంలో ఎలా వ్రాయబడిందో చూద్దాం.





## కీర్తనలు. 103:1-2

**"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము."**



అవునండి! ఇది చాలా ప్రాముఖ్యమైన స్తుతి వాక్యం. ప్రార్థన ముగించుకొన్న చివరిలో విధిగా ఉపయోగించునటువంటి వాక్యం.

ఇచ్చుట మానవుడు ఆత్మను కలిగి యున్నాడని సూచించుచున్నది కాని ఆత్మ కాదు

 **అవునా?**

సమాధానంగా ఇది పద్యరూపంలో వ్రాయబడ్డది తననే ... పరులను చెప్పినట్లు సూచించుచున్నది.

ఇదేవిధంగా మరలా క్రింది వాక్యంలో చదువుకుందాం.

## కీర్తనలు. 139:14

**"నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి.... నీ కార్యములు ఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది."**

అవునండి! ఇచ్చుట నా ఆత్మ సూచించుచున్నది కీర్తనాకారుడైన దావీదును మరియు తనను తానే ఈ విధంగా మూడవ వ్యక్తిగా వ్రాసుకొనుచున్నాడు.

**కీర్తనలు. 103:1,2** లో చదువుకున్న వాక్యాలు కూడా తనకు తానే మూడవ వ్యక్తిగా చెప్పుకొనుచున్న వాక్యాలుగా ఉన్నాయి.

క్రింది వాక్యం కూడా మనం చదువుకుందాం.

6

**లూకా. 2:35**

**"మరియు నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవునని ఆయన తల్లియైన మరియతో చెప్పెను." (NIV in English)**



ఇచ్చట సుమెయోను ప్రవచన వాక్యంగా మరియాకు చెప్పుచున్నాడు ఆమే తన ప్రియమైన కుమారుడు యేసుని బట్టి పొందభోవు వ్యక్తిగత క్షోభను మరియు అవమానమును, వేదనలను ఆమె అనుభవించ వలసి యున్నదని తెలియ పరుస్తున్నది. ఇది సూచన బాష మరియు ఈ మాటను పోలియుననది.

**వెన్ను పోటు పొడిచాడు**

ఇది సాహిత్య రూపంగా చెప్పబడు వాక్యం ద్రోహము మరియు మోసం ఇతరుల వల్ల కలిగినప్పుడు ఇలా చెబుతాం.

అదేవిధంగా ఇచ్చట సుమెయోను కూడా మరియాకు కలుగబోవు వేదనను దుఃఖాన్ని సూచిస్తూ **"నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసుకొని పోవునని"** చెప్పాడు కావున ఆత్మ అనునది జీవించు మనవుని సూచించు చున్నది.

**ఇతర శరీరము మరియు జీవవాయువు కలిగి నటువంటి దానిని ఆత్మగా పరిగణిస్తాం. ఇది జీవమును, హృదయమును, మరియు తెలివిని కలిగియుంటుంది.**

చివరిగా మనం ఆత్మల మరణానికి పరిశుద్ధ గ్రంథ వైరుధ్యాలను క్రింది వాక్యంలో కూడా చదువుకుందాం.


**(లూకా. 16:19-31)**


(బైబులు నందు పూర్తిగా చదవగలరు)

అవునండి ఈ యొక్క లేఖన భాగం కూడా దనవంతుడును మరియు బీద లాజరును గూర్చియు మరియు వారి మరణాంతం వారి ఆత్మలు జీవించి పరలోకంలోనూ మరియు నరకంలోను కనిపించడం పరిశుద్ధ గ్రంథ మందు వ్రాయబడింది.

ఈ యొక్క సందేహాన్ని మూడవ భాగంగా మనవుని ఆత్మ పాఠంలో వచ్చె తరగతులలో ధ్యానించుకుందాం.

**. . . ఆమెన్. . .**






For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in